

కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్



ఆమనగల్లు, జనవరి 6: ఢిల్లీలో రెండు రోజులు జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి, కడ్తాల మండలం ముద్విన్ గ్రామాలకు చెందిన విద్యా ర్థులు మహేశ్, సతీష్‌కుమార్ ప్రతిభ కనబరి చారు. మహేశ్ గోల్డ్, సతీష్ సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థులను శనివారం ఆమనగల్లులో లయన్స్ క్లబ్ ఉపా ధ్యక్షుడు పి.రాము-శ్వేత దంపతులు సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.

ఏం చేస్తారో!?

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడి పోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులను గుర్తిం చింది. అయితే, వాటికి నిధులు విడు దల చేయకపోవడంతో కొన్ని పనులు ప్రారంభమే కాలేదు. మరి కొన్ని మధ్యలోనే నిలిచిపోయాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావు డిగా పనులను మంజూరు చేసిందని, వాటిపై సమీక్ష చేస్తామని కొత్త ప్రభుత్వం చెబుతోంది. వీటిపై స్థానిక ఎమ్మెల్యే దృష్టిపెట్టారు. ఈ పరిస్థి తుల్లో గత ప్రభుత్వం గుర్తించిన అభివృద్ధి పనులను ఈ సర్కారు పూర్తి చేస్తుందా.. లేదా? అన్న అయో మయం నియోజకవర్గ ప్రజల్లో నెలకొంది.

గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులపై అయోమయం!

బిల్లులు విడుదల కాక నిలిచిపోయిన పనులు



ఇబ్రహీంపట్నం చెరువు

ఇబ్రహీంపట్నం పక్కన కృష్ణా పైప్‌లైన్ బైపాస్ రోడ్డు

- కొత్త ప్రభుత్వం పూర్తి చేస్తుందా.. లేదా? అని జోరుగా చర్చ
- ఎన్నికలకు ముందు పనులు మంజూరు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం
- పాత పనులను సమీక్షిస్తామంటున్న రేవంత్ సర్కార్

ఇబ్రహీంపట్నం, జనవరి 6: ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గంలో గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులను గుర్తించింది. అయితే, వాటిలో చాలా వాటిని మంజూరు ఇవ్వలేదు. దీంతో కొన్ని పనులు ప్రారంభమే కాకపోగా.. మరికొన్ని మధ్యలో నిలిచాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఈ పనులను ఏం చేస్తుందోనన్న అయోమయం స్థానికుల్లో నెలకొంది. అయితే, గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు చివరి రోజుల్లో మంజూరు చేసిన పనులకు సంబంధించి సమీక్ష నిర్వహించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికల ముందు వరకు కూడా అనేక పనులకు అధికారికంగా ప్రొసీ డింగులు ఇచ్చింది. వీటిలో టెండర్లు పిలవాల్సినవి.. టెండర్లు పూర్తయి పనులు మొదలు పెట్టినవి, బిల్లులు మంజూరు గాక మధ్యలోనే ఆగిపోయినవి ఉన్నాయి. వీటిని పూర్తి చేయడానికి సుమారు రూ.441.70 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంది. అయితే, వీటికి నిధులు మాత్రం మంజూరు కాలేదు. పాత సర్కారు ఇచ్చిన ప్రొసీడింగ్‌లలో ప్రధానంగా ఇబ్ర హీం పట్నం పెద్ద చెరువు సుందరీకరణ, బోటింగ్ సౌకర్యం, రెస్టారెంట్లు, బండ్ అభివృ ద్ధికి హెచ్ఎండీఏ నుండి రూ.18.90 కోట్లు మంజూరు చేస్తూ 2023 జూలై 7న ప్రొసీడింగ్ వెలువడింది. టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు కూడా మొదలెట్టారు. కట్ట పొడవునా కొంత మేర పొదలను తొలగించారు. ఈ లోగా ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పనులు నిలిపివేశారు. అలాగే ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు విస్తరణకు మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ నుండి 2022 జూలై 29న రూ.60 కోట్లు మంజూరయ్యాయి. ఒకసారి టెండర్ కూడా పిలిచారు. అలాగే ఇబ్రహీం పట్నంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ.2.50 కోట్లు, నాగార్జునసాగర్ ప్రధాన రహ దారి ఖానాపూర్ గేట్ నుండి నాగన్‌పల్లి రోడ్డు వరకు కృష్ణా పైప్‌లైన్, బైపాస్ రోడ్డు అభివృ ద్ధికి రూ.3.50 కోట్లు హెచ్ఎం డీఏ నిధులు కేటాయిస్తూ 2023 నవంబరు 10న ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అలాగే ఇంజాపూర్-మునగ నూరు రోడ్డు విస్తరణకు రూ.24 కోట్లు, తొర్రూరు నుండి సాగర్ ప్రధాన రహదారి వరకు రోడ్డు విస్తరణకు రూ. 20 కోట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ నుండి 2022 జూలై 9న జీవో నెం.510 వెలువడింది. అలాగే గౌరెల్లి - ప్రతాప్‌సింగారం మధ్య మూసీనదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 2022 జూలై 6న రూ.35 కోట్లకు సంబంధించి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రొసీ డింగ్స్ జారీ చేసింది. ఇది టెండర్ దశ లోనే ఉంది. అలాగే విజయవాడ జాతీయ రహదారి నుండి బాటసిం గారం వరకు బీటీ రోడ్డు రెన్యువ ల్‌కు హెచ్ఎండీఏ నుండి 2023 సెప్టెంబరు 10న రూ.3 కోట్లు మంజూరయ్యాయి. అలాగే బడంగ్‌పేట్ నుండి తుర్క యాంజాల్ వరకు రోడ్డు విస్త రణకు 2022 జూలై 29న మున్సిపల్ పరిపాలన, పట్ట ణాభివృద్ధి శాఖ నుండి రూ.46 కోట్లు మంజూరయ్యాయి. అలాగే లష్కర్‌గూడ, ఇంజా పూర్, తొర్రూరు- మునగనూరుల మధ్య వరదలకు దెబ్బ తిన్న రోడ్లు, హైలెవల్ బ్రిడ్జితోపాటు 7 పనులకు సంబంధించి ఆర్‌అండ్‌బీ నుండి 2023 నవం బరు 23న రూ.22.65 కోట్లు మంజూరీ ఇచ్చారు. అలాగే ముచ్చర్లకుంట తండా నుండి కొత్తపల్లి తండా వరకు రోడ్డు అభివృద్ధికిగిరిజన సంక్షేమ శాఖ 2023 డిసెంబరు 2న రూ.5.42 కోట్లు మంజూరీ ఇచ్చింది. ఇలా అనేక పనులకు గత ప్రభుత్వం జీవోలు విడుదల చేయగా వీటి పరిస్థితి ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.



హైదరాబాద్-సాగర్ రహదారిపై నిలిచిన బ్రిడ్జి పనులు

పనులను కొనసాగించాలి



గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలి. ప్రజల అవసరాలను గుర్తించే పనులు తీసుకున్నాం. వీటిలో కొన్ని ప్రగతిలో ఉన్నాయి. మరికొన్ని టెండర్ దశలో ఉండగా కొన్ని పనులకు సంబంధించి మంజూరీ ప్రొసీడింగులు కూడా వచ్చాయి. ఎన్నికల కోడ్ రావడంతో పనులు చేపట్టలేక పోయాం. ఈ పనుల విషయంలో అధికారులకు కూడా స్పష్టత ఉంది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ పనులను రద్దు చేసే ఆలో చనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇది సరైంది కాదు.

- మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం

మంజూరైన పనులపై సమీక్ష చేస్తాం



గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు మంజూరైన పనులపై సమీక్ష చేస్తాం. ప్రజలకు మేలు చేకూరే ముఖ్యమైన పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ చేపడతాం. ప్రగతిలో ఉన్న పనులను పూర్తి చేయిస్తాం. నిధులు మంజూరు చేయకుండా ఎన్నికల కోసమే కొన్ని పనులకు ప్రొసీడింగ్స్ ఇచ్చినట్లు తెలిసింది. త్వరలోనే అధికారులతో సమీక్షించి నిర్ణయం తీసుకుంటాం.

- మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం



ముగ్గుల పోటీ బ్యానర్లను కడుతున్న ఆంధ్రజ్యోతి బృందం

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో..

నేడు ముత్యాల ముగ్గుల పోటీలు



- షాద్‌నగర్‌లో నిర్వహణ
- ఏర్పాట్లు పూర్తి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 6: ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వ ర్యంలో షాద్‌నగర్‌లో ఆది వారం నిర్వహించే ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ షాద్‌నగర్ లోని పరిగి రోడ్డులో గల కేఎస్ గార్డెన్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమవు తుంది. రెండు గంటల పాటు ముగ్గుల పోటీ ఉంటుంది. ముగ్గుల పోటీ నిర్వహణకు ఆంధ్రజ్యోతి, ఏబీ ఎన్ బృందం శనివారం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. కేఎస్ గార్డెన్ హాలు, డైనింగ్ హాలు, వెలుపల సైతం ముగ్గులు వేసుకునేలా డబ్బాలు (బాక్సలు) సిద్ధం చేశారు. షాద్‌నగర్‌లో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి శతాబ్ది టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్, రాష్ట్రస్థాయిలో ముగ్గుల పోటీకి కెనరా బ్యాంక్, ఎయిమ్స్ విద్యా సంస్థలు బెంగళూరు, రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన సహకారం అందిస్తున్న విషయం తెలిసిందే. షాద్‌నగర్‌లో నిర్వ హించే ముగ్గుల పోటీలో పాల్గొనే విజేతలకు మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి కింద రూ.3వేల చొప్పున ఇస్తారు. అలాగే మరో ముగ్గురికి ప్రత్యేక బహుమతులు అందజేస్తారు. ఇక్కడి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆసక్తి ఉన్న వారు ఈ సద వకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రజ్యోతి బృందం కోరింది.

9, 10 తేదీల్లో జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన

- ఇబ్రహీంపట్నంలో ప్రదర్శన.. ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్‌బాబు
- 'సమాజం కోసం విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత' అనే ప్రధానాంశంతో విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించాలి : డీఈవో



రంగారెడ్డి అర్బన్, జనవరి 6 : ఇబ్రహీంప ట్నంలోని గురుకుల విద్యాపీఠ్‌లో ఈ నెల 9, 10తేదీల్లో జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యా వరణ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా ధికారి సుశీందర్‌రావు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, సమాచార సాంకేతిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారం భిస్తారని తెలిపారు. ఈ ప్రదర్శనకు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. ఈ సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ శిక్షణ, పరిశోధన సంస్థ ప్రకటించిన.. 'సమాజం కోసం విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత' అనే ప్రధానాంశంతో కూడిన ప్రాజెక్టులను విద్యార్థులు ఇందులో ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్లకు చెందిన మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ ట్రైబల్, మోడల్, కేజీబీవీ, సాంఘిక సంక్షేమం,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రాథ మికోన్నత, ఉన్నత స్థాయి విభాగాల్లో ఈ ప్రదర్శన నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ప్రతీ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ టీచర్లు ఈ ఫేర్ నిర్వహణలో చొరవ తీసుకొని నాణ్యమైన ప్రాజెక్టులను ప్రదర్శనకు తీసుకురావాలని కోరారు. వివరాల కోసం జిల్లా సైన్ అధికారి శ్రీని వాసరావును(ఫోన్ నంబర్) 9395390985లో సంప్రదించాలని తెలిపారు.

హామీలను నెరవేర్చాలి



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు/మహేశ్వరం, జనవరి 6 : గత పదేళ్లుగా బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేసిం దని, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. శనివారం కందుకూరు, మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయాల్లో లబ్ధి దారులకు 108మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీడీవో కార్యా లయంలో ఆమె పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన క ల్యాణలక్ష్మి పథకంతో బాల్యవివాహాలు నిర్మూలనయ్యా యన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, కాకతీయ వంటి పథ కాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. ఏడున్నరేళ్లలో మహేశ్వరం మండలంలో 2,345 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశామని తెలిపారు. నియోజకవర్గంలో 16వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యా రంటీలను తప్పక అమలు చేయాలని, కల్యాణలక్ష్మి కింద నగదు, తులం బంగారం హామీని వెంటనే అమలు చేయాలని కోరుతు న్నామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చారన్నారు. కార్యక్రమాల్లో కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, ఎంపీపీ జ్యోతి, వైస్ ఎంపీపీ శమంత, ఏఎంసీ, ప్యాక్స్ చైర్మన్లు సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, డీఏవో జ్యోతి, తహసీల్దార్ గోపాల్,ఎంపీడీవో వెంకట్రాములు, మహేశ్వరం ఎంపీపీ సునీత, తహసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీడీవో బి.నర్సింహ, ఎంపీటీసీ సుదర్శన్, యాదయ్య, సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు 'శ్రీరామ జ్యోతి'ని వెలిగించాలి

మహేశ్వరం, జనవరి 6: ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రజలందరూ శ్రీరామ జ్యోతిని వెలిగించి దీపావళి పండుగలా జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టి.వీరేందర్‌గౌడ్ అన్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, కరపత్రం, మందిర నమూనాను శనివారం మాజీ హోంమంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబీ కులకు అయోధ్య తీర్థ్ క్షేత్ర్ ట్రస్ట్ అందజేసింది. వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. వేదపండితులు పూజలు చేసిన అక్షింతలు అందుకోవడం తమ అదృష్టం అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



అయోధ్య రామమందిర అక్షింతలు అందుకుం టున్న దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు

వణికిస్తున్న చలి

- పెద్ద ఉమ్మెంతాల్‌లో 13.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత



రంగారెడ్డి అర్బన్, జనవరి 6: ఉమ్మడి జిల్లాను చలి వణికి స్తోంది. సాయంత్రం అయ్యిందంటేచాలు శీతల గాలులకు ప్రజలు గజగజ వణికి పోతున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్నాయి. రెండు మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగినా చలి తీవ్రత తగ్గలేదు. ఉదయం 8గంటల వరకు పొగమంచు కమ్ముకుంటోంది. రహదారులపై ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించక డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. విమానాల రాకపోకలపైనా పొగమంచు ప్రభావం పడుతోంది. శనివారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పెద్ద ఉమ్మెం తాల్‌లో 13.9డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందన్‌వెల్లిలో 14 డిగ్రీల కనిష్ఠ ఉష్ణో గ్రత నమోదు కాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బండ్లగూడలో 14.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.



అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు


రాముల వారి అక్షింతలతో కౌన్సిలర్ సువర్ణ

వికారాబాద్, జనవరి 6: అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా స్వామి వారి అక్షితలను ప్రతీ ఇంటికి చేరవేస్తున్నారు. ఈ క్రమంలోనే వికారాబాద్‌లో ఇందిరా నగర్‌కు శనివారం స్వామివారి అక్షితలు రాగా వాటిని స్థానిక కౌన్సిలర్ బొండల సువర్ణ అశోక్ స్వీకరించారు. అనంతరం కాలనీ లో ప్రతీ ఇంటికి తిరిగి అక్షితలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

కొడంగల్: మండలంలోని అన్నారంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఊరేగింపు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ టి.అనితాపకీరప్ప, గ్రామస్థులు ప్రవీణ్, రవి, దీపక్‌రెడ్డి, రాములు, చెన్నప్ప, సాయిలు, ఆనంద్, వెంకటప్ప తదితరుల ఆధ్వర్యంలో అయోధ్య రామమందిరంలో ప్రతిష్ఠించనున్న శ్రీరాముడి అక్షింతలతో కలశ ఊరేగింపు నిర్వహించారు.

క్యాన్సర్‌పై అవగాహన

దోమ, జనవరి 6: తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అండ్ ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సంపూర్ణ క్యాన్సర్ అవగాహన, శిక్షణ శిబిరాన్ని శనివారం దోమ మండలంలోని బొంపల్లి గ్రామంలో ఫోరం సభ్యుడు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాస్తవ క్యాన్సర్‌కేర్ ప్రతినిధి డాక్టర్ చతుర్వేదిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, ఈడిగి రమేశ్‌గౌడ్, మొగులయ్యగౌడ్ పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమిని స్వాధీనం చేసుకోవాలి

దోమ, జనవరి 6: అయినాపూర్ గ్రామకంఠం భూమిని స్వాధీనం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం దోమ మండల అధ్యక్షుడు గోవర్ధన్ పంచాయతీ కార్యదర్శికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15రోజుల కిందట కలెక్టర్‌కు గ్రామంలో ఉన్న గౌటాన్‌భూమి, బురుజు స్థలానికి సంబంధించిన రోడ్డుపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారఈ సందర్భంగా గ్రామస్థులు మునీర్, అంజయ్య, వెంకట్రాములు, సాయిలు, గురక రాములు, ఎర్ర ఎల్లప్ప, సాయిలు ఉన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

తాండూరు రూరల్, జనవరి 6: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం తాండూరు మండలం జినుగుర్తిలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శివరాంకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ తాండూరు మండల అధ్యక్షుడు షేకాపురం ఆంజనేయులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ శివరాం ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శనివారం దౌల్తాబాద్‌లోని ఈర్లపల్లి గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ బి.వాసు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మండలస్థాయి అధికారులు, సర్పంచ్ సాయిలు, సతీశ్, నర్సింహులు పాల్గొన్నారు.

పండగల సాయన్న విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

కులకచర్ల, జనవరి 6: మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఈ నెల 10వ తేదీన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగల సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.ఈ కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాదే రామయ్య తెలిపారు. గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు సంఘటితంగా పండగల సాయన్న విగ్రహ ఏర్పాటుకు కృషిచేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, జాతీయ ముదిరాజ్ సభా కార్యదర్శి కాసాని వీరేశ్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, ఎంపీపీ సత్యహరిచంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, సీనియర్ న్యాయవాది బాలముకుంద పాల్గొంటారని తెలిపారు.

టీపీజేఎంఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్


శ్రీనివాస్

వికారాబాద్, జనవరి 6: తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా వికారాబాద్‌కు చెందిన కె.శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ బండ్లగూడలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శనివారం తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోఆర్డినేటర్‌గా టీపీజేఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు గౌరి సతీష్, కోర్ కమిటీ సభ్యుడు బాలకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధిలు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రైవేట్ జూనియర్ కళాశాల సమస్యలపై చర్చించారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా నాగలింగంశర్మ


ఆలయ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న తటాకం నాగలింగం శర్మ

కీసర, జనవరి 6: కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా తటాకం నాగలింగం శర్మ ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ మహా మండపంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే చామకూరమల్లారెడ్డిలు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లారపు ఇందిర లక్ష్మీ నారాయణ, ప్రభాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, మాధురి, లక్ష్మణ్ శర్మ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

మేడ్చల్ టౌన్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కారానికి తగినచర్యలు తీసుకున్నామని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని గ్రాండ్ వ్యూ-1లో హెచ్ఎంటీబీఎస్ నుంచి మంచినీటి పైప్‌లైన్ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, మల్లికార్జున్, జైపాల్‌రెడి పాల్గొన్నారు.

విరబూసిన బ్రహ్మకమలాలు


పూజలు చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ధారూరు, జనవరి 6: ధారూరులోని సుజాత శ్రీనివాస్‌రెడ్డి ఇంటి పెరట్లో బ్రహ్మకమలం పుష్పాలు విరబూశాయి. శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు పూజలు చేసి ఈపుష్పాలను శనివారం శివునికి సమర్పించి మొక్కుకున్నారు. ఏడాదికోసారి పుష్పించే ఈ బ్రహ్మకమలం పుష్పాలను తిలకించేందుకు కాలనీవాసులు తరలివచ్చారు. మరికొందరు పూజలు చేశారు.

కొడంగల్ రూరల్: కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో శైలేష్‌సింగ్ ఇంట్లో శనివారం అరుదైన బ్రహ్మకమలం వికసించింది. గ్రామస్థులు ఆసక్తి కనబరుస్తూ ప్రత్యేక పూజలు చేశారు.

పొలాలను సందర్శించిన సీనియర్ శాస్త్రవేత్తలు

పూడూరు, జనవరి 6: తిరుమలాపూర్‌లో శనివారం రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పంటల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత, చిరుధాన్యాల శాస్త్రవేత్త డాక్టర్ కె.శేఖర్, మండల వ్యవసాయాధికారి తులసీరాంతో కలిసి రైతుల పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సర్పంచ్ పెంటయ్య, విస్తీర్ణాధికారులు రాంబాబు, శిరీష, రైతు మోహన్, రాంచందర్, బాలకృష్ణారెడ్డి, రహీముద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మూడుచింతలపల్లి, జనవరి 6: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణరావుతో కలిసి అకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దమయంతి, సర్పంచ్ జామురవి, సిబ్బంది పాల్గొన్నారు

అనూహ్య స్పందన

వికారాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అర్హులైన లబ్ధిదారులకు గ్యారెంటీ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. జిల్లాలో 19 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 100 గ్రామ, వార్డు సభలు జరిగాయి. జిల్లాలో జరిగిన ప్రజాపాలన సభలకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు టీ.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నోడల్ అధికారులతో పాటు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా, నియోజకవర్గ, మండలాల ప్రత్యేకాధికారులు, ప్రజా ప్రతినిధులు తమ పరిధిలో జరిగిన ప్రజాపాలన సభలకు హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అయిదు గ్యారంటీలతో పాటు రేషన్ కార్డులు, ఇతర సదుపాయాల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో జరిగిన ప్రజాపాలన సభల్లో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీల కోసం ప్రజలు భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో జరిగిన 663సభల్లో 2,41,700 కుటుంబాల నుంచి మొత్తం 3,14,090దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఐదు గ్యారంటీలకు 2,74,470 దరఖాస్తులు, ఇతర దరఖాస్తులు 39,620 దరఖాస్తులు వచ్చాయి. బంట్వారంలో 8239 దరఖాస్తులు రాగా, బషీరాబాద్‌లో 14158, బొంరాస్‌పేట్‌లో 17384, ధారూరులో 14044, దోమలో 16652, దౌల్తాబాద్‌లో 17960, కొడంగల్‌లో 13,632 దరఖాస్తులు వచ్చాయి. కోట్‌పల్లిలో 8789దరఖాస్తులు రాగా, కులకచర్లలో 17,364 , మర్పల్లిలో 16,631, మోమిన్‌పేట్‌లో 13,715, నవాబ్‌పేట్‌లో 11,778, పరిగిలో 16,644, పెద్దేముల్‌లో 17,581, పూడూరులో 16,174, తాండూరులో 19,328, వికారాబాద్‌లో 9348, యాలాల్ మండలంలో 13,253 దరఖాస్తులు వచ్చాయి. కొడంగల్ మునిసిపల్ పరిధిలో 4547 దరఖాస్తులు రాగా, వికారాబాద్‌లో 19,625, పరిగిలో 6896, తాండూరులో 20,348 దరఖాస్తులు వచ్చాయి.

ముగిసిన 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ


మేడ్చల్ టౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్


కొడంగల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ టౌన్, జనవరి 6: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిల్లేశ్వరావు, బీఆర్ఎస్ నాయకుడు మర్రి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి: రంగాపూర్, పరిగి తదితర గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. గడిసింగాపూర్‌లో ఎంపీపీ అరవింద్‌రావు, ఏవో ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. పరిగి మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ దరఖాస్తులు స్వీకరించారు.

కీసర రూరల్: నాగారం మున్సిపాలిటీలో చివరి రోజు శనివారం 12,330, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో 13,134 దరఖాస్తులు వచ్చాయి. ప్రతి దరఖాస్తుదారునికి మన్సిపల్ సిబ్బంది రశీదులు అందజేశారు. ప్రతీదరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 17లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో ఆ దిశగా చర్యలు చేపట్టారు. చివరి రోజు శనివారమూ దరఖాస్తులను స్వీకరించారు. నాగారంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్‌సభ్యులు, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు చివరి రోజు పుట్టపహాడ్, సాల్విడ్, అల్లాపూర్, బోత్యానాయక్ తండాలో అధికారులు ప్రజాపాలన సదస్సులు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి సరళాదేవి, ఎంపీడీవో నాగవేణి, తహసీల్దార్ మురళీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల్లో అందుబాటులో లేనివారు అనంతరం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులు అందించాలని అధికారులు తెలిపారు. పుట్టపహాడ్‌లో జరిగిన గ్రామసభలో వైస్‌ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

కొడంగల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు శనివారం చివరి రోజు అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కొడంగల్ పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ అధికారులు ప్రజాపాలన నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ధారూరు: మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలలో ఆరు గ్యారంటీల మంజూరు కోసం ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. చివరిరోజు కుక్కింద, కొండాపూర్‌కలాన్, ధర్మాపూర్, రుద్రారం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామాల్లో 1326 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. కాగా మండల వ్యాప్తంగా ప్రజాపాలనలో 15,108 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.


కులకచర్ల: పుట్టపహాడ్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్

నవాబుపేట: ఎల్లకొండ గ్రామంలో చివరిరోజు నిర్వహించిన గ్రామ సభలో కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీమ్‌భరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ పద్మ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్‌యాదవ్, జి.తిరుపతిరెడ్డి, మౌంట్ ఎవరెస్టు అవరోహకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: భవనమ్మతండాలో అధికారులు ప్రజాపాలన సదస్సు నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవింద్‌నాయక్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కబ్జాకారులను వదిలేదిలేదు

తాండూరు: కబ్జాకారులను వదిలేదిలేదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని 34, 35, 36వ వార్డుల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. స్థానిక కౌన్సిలర్ సోమశేఖర్ చెప్పిన విధంగా ఈ కాలంలో ప్రభుత్వ భూమి కబ్జా చేయాలని చూస్తున్న వారిని వదిలేయలేదని ఆ స్థలాన్ని ప్రజలకు అందేలా చూస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు సోమశేఖర్, ప్రభాకర్‌గౌడ్, ఆసిఫ్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వినయ్‌కుమార్, కమిషనర్ షఫీవుల్లా, మేనేజర్ నరేందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, జడ్పీటీసీ ధారాసింగ్ పాల్గొన్నారు.

జిల్లా కోర్టు భవన సముదాయానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, జనవరి 6: జిల్లాకోర్టుకు భవన సముదాయం నిర్మాణానికి కృషిచేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి సభాపతి విచ్చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఆయనను శాలువాలు, పూల బొక్కెలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, అనంతసేన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బసవరాజ్, గోవర్దన్‌రెడ్డి, యాదవరెడ్డి, సంపూర్ణ ఆనంద్, మాధవరెడ్డి మహమ్మద్ రఫీలతో పాటు ఇతర న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి చర్యలు

విద్యారంగంలో వికారాబాద్‌ను అభివృద్ధి చేసే దిశగా పాటు పడుతానని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ధన్నారం సమీపంలో గల స్వామి వివేకానంద గురుకుల్ ఆఫ్ హ్యూమన్ ఎక్సెల్, యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెవెంత్ నేషనల్ యూత్ డే సందర్భంగా శనివారం స్పేస్ సైన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు చంద్రయాన్ 3 అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.కల్పనలు హాజరయ్యారు. చంద్రయాన్ 3 అసోసియేట్ డైరెక్టర్ కల్పన విద్యార్థులకు స్పేస్ సైన్స్ సంబంధించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉజ్వల్ వికారాబాద్ డీఈవో రేణుకాదేవి, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల, సదానందారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

శబరిమలలో సౌకర్యాలు కల్పించాలి

కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములకు శబరిమలైలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అక్కడ రాష్ట్రం నుంచి వెళ్లే స్వాములకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అయ్యప్ప స్వాములు కోరారు. శనివారం వికారాబాద్‌కు వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఆలయాల్లో ప్రముఖుల పూజలు


యాలాల: జుంటిపల్లి రామస్వామికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దంపతుల పూజలు


నవాబుపేట: వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

యాలాల, జనవరి 6: యాలాల మండలం జుంటిపల్లి రామస్వామి ఆలయంలో శనివారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అక్కంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ 101 కొబ్బరికాయలకు రామస్వామి ఆలయంలో కొట్టారు. ఎమ్మెల్యే గెలిస్తే 101 కొబ్బరికాయలు కొడుతానని లక్ష్మణ్ ఎన్నికల ముందు దేవునికి మొక్కుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో మొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు.

ఎల్లమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

యాలాల మండలంలోని ముద్దాయిపేట్‌లో శనివారం రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. పైలట్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్‌రెడ్డి, సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, బసిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బుచ్చయ్య, ఆసిఫ్, అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, సాయిలు, రాంచంద్రారెడ్డి, వెంకటేష్, కృష్ణ, రాములు, శేఖర్‌రెడ్డి, లాలూ, విక్రంత్ తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

నవాబుపేట: మాదారం గ్రామంలో శనివారం నిర్వహించిన వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



యాలాల: ముద్దాయిపేట్ రేణుకా ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న పైలట్ రోహిత్‌రెడ్డి

సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు


కొడంగల్ రూరల్: రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దాము

కొడంగల్ రూరల్, జనవరి 6: సీఎం రేవంత్‌రెడ్డిని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము అన్న కుమారుడి జన్మదిన వేడుకలకు సీఎం రావాలని ఆహ్వానించిట్లు తెలిపారు.

ఇజ్తిమా సభకు తరలిన ముస్లింలు



నవాబుపేట/పూడూరు, జనవరి 6: పరిగి పట్టణంలో నిర్వహించిన ఇజ్తిమా సభకు నవాబుపేట మండలం నుంచి ముస్లిం సోదరులు భారీగా బయలుదేరి వెళ్లారు. మూడు రోజుల పాటు జరిగే ఇజ్తిమాకు శనివారం ముస్లిం సోదరులు వాహనాల్లో పరిగికి బయలుదేరి వెళ్లారు.

సంక్షిప్తంగా..

● **బొంరాస్‌పేట్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో దుద్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నెహ్రూచౌహాన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ టౌన్:** ఘణాపూర్ మెడిసిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ పట్టణంలోని హైటెక్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చెవులు, ముక్కు, కంటి, గొంతు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఆసుపత్రి వైద్య సిబ్బంది, పాఠశాల విద్యారుధలు పాల్గొన్నారు.

దోమ: కిష్టాపూర్, దాదాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో శనివారం కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో హరిచందర్ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలపై, మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్ పాల్గొన్నారు.

శామీర్‌పేట: విద్యార్థులకు జన్యఫౌండేషన్, గ్లాండ్‌ఫార్మా ఆధ్వర్యంలో రంగోలి పోటీలను నిర్వహించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్‌లోని తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన్య ఫౌండేషన్, గ్లాండ్ ఫార్మా సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రంగోలి పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ రమణ, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

ధారూరు, జనవరి 6: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం రాత్రి కర్ణాటక నుంచి బైక్‌పై ఇద్దరు వ్యక్తులు గంజాయితో బంట్వారం మండలం తోర్మామిడి వైపు వస్తుండగా పోలీసులకు సమాచారం అందింది. కోట్‌పల్లి ఎస్ఐ స్రవంతి, ఏఎస్ఐ అమ్జద్‌లు సిబ్బందితో బొప్పునారం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించి బైక్‌పై వస్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా.. 500 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. కర్ణాటక సరిహద్దులోని జిల్‌వర్గకు చెందిన సుభాష్, అనిల్‌కుమార్‌లు బీదర్ నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తెలంగాణ సమీప సరిహద్దు గ్రామాల్లో విక్రయిస్తారని విచారణలో తేలింది. గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితులను శనివారం రిమాండుకు తరలించినట్లు సీఐ చెప్పారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

వికారాబాద్, జనవరి 6: రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన వికారాబాద్‌లోని ఇంద్రానగర్‌కాలనీ సమీపంలో చోటుచేసుకుంది. బీదర్ వైపు వెళ్తున్న రైలుకింద పడి 25ఏళ్ల యువకుడు మృతిచెందాడు. మృతుడి ఒంటిపై లేత ఆకుపచ్చరంగు చొక్కా, నీలంరంగు నైట్‌ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అతడి సెల్‌ఫోన్ ఆధారంగా కుటుంబసభ్యుల వివరాలు పోలీసులు నిమగ్నమయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వికారాబాద్ రైల్వేహెడ్‌కానిస్టేబుల్ అనిల్ తెలిపారు.

పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

● రూ.50,260 నగదు, సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లు స్వాధీనం

తాండూరు రూరల్, జనవరి 6 : పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. శనివారం తాండూరు మండలం అంతారం చెరువుగట్టు సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. వారి నుంచి రూ.50,260 నగదు, సెల్‌ఫోన్లు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని తాండూరు పోలీసుస్టేషన్‌లో అప్పగించారు.

అనుమతులు లేని ఎరువుల దుకాణం సీజ్

దౌల్తాబాద్, జనవరి 6 : అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాన్ని శనివారం ఏవో లావణ్య సీజ్ చేశారు. మండల కేంద్రంలో అనురాధ ట్రేడర్స్ పేరుతో ఎరువులు విక్రయిస్తున్న దుకాణ యజమానిని పలుమార్లు హెచ్చరించినా మార్పు రాకపోవడంతో గోదాంలో ఉన్న 400 బస్తాల ఎరువులను సీజ్ చేసినట్లు ఏవో తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత

కులకచర్ల, జనవరి 6: విద్యుదాఘాతంతో ఓ ఆవు మృత్యువాత పడింది. కులకచర్ల మండలం కుసుమ సముద్రంలోని రైతు బైరం శ్రీనివాస్‌కు చెందిన ఆవు శనివారం సాయంత్రం పొలంలో మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు విలువ దాదాపు రూ.60 వేలు ఉంటుందని, ప్రభుత్వ ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

తెలంగాణలో ప్రజాపాలన : వీర్లపల్లి

● చివరిరోజు కొనసాగిన 'ప్రజాపాలన'



కేశంపేట : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, జనవరి 6: రాష్ట్రంలో రాక్షస పాలన అంతమయిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో ప్రజాపాలన ఏర్పడిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పథకాలను అమలు చేసిందని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలను ఇవ్వలేదని, నీళ్లు, నిధులు, నియమకాలు కోసం తెలంగాణను తెచ్చుకుంటే.. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్, నాయకులు జగదీశ్వర్, సురేష్ రెడ్డి, రావుల పెంటయ్య, గిరిధర్ యాదవ్, రాజశేఖర్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, యాదగిరి గౌడ్, అబ్బి సందరయ్య, నర్సింహా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి

ఆమనగల్లు : ప్రజా పాలన గ్రామసభలలో ప్రజల నుంచి స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తుల వివరాలను పొరపాట్లకు తావులేకుండ ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని జడ్పీ సీఈవో దిలీప్ కుమార్ అన్నారు. జనవరి 17వ తేదిలోపు ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలన్నారు.. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఐదు గ్యారంటీల దరఖాస్తుల డాటా ఎంట్రీని శనివారం ఆయన పరిశీలించారు. ఎంపీడీవో పారుఖ్ హుస్సేన్, తహసీల్దార్ లలితకు పలు సూచనలు చేశారు. డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండ దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సీఈఓ సూచించారు. ఈ డాటా ఆధారంగానే దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు లభిస్తాయని చెప్పారు.



ఆమనగల్లు : డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో దిలీప్ కుమార్

డాటా ఎంట్రీ ఆపరేటర్లు సందేహాలు ఉంటే అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. మండలంలో 4911 దరఖాస్తులు తమకు అందినట్లు ఎంపీడీవో సీఈవోకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, మండల పరిషత్ సూపరింటెండెంట్ రమేశ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు , డాటా ఎంట్రీ ఆపరేటర్లు , తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో 9,345 దరఖాస్తుల స్వీకరణ

కొందుర్గు : మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన సందర్భంగా అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. తహసీల్దార్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీవో లాలయ్య, వ్యవసాయాధికారి మధుసూదన్, ట్రాన్స్‌కో ఏఈ రవికుమార్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోస్న, సీఆర్‌పీ వెంకటయ్యలతో ఒక బృందం, ఎంపీడీవో డాక్టర్ అంజనేయలు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఎంఈవో కిష్టారెడ్డి, ఏఈవో శ్రీశైలం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివరాణి, వైద్య సిబ్బంది మేర్లిన్‌తో మరో బృందం గ్రామాల్లో సభలు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో 9092 గృహాలుండగా, ప్రజా పాలనలో 9,345 దరఖాస్తులు అందాయి. వీటిలో ఎక్కువగా మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు అందినట్లు సమాచారం. కొత్త రేషన్ కార్డుల కోసం 1779 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

కొత్తూర్ మండలంలో 10,271 దరఖాస్తులు

కొత్తూర్ : మండలంలో 10,271 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ వీరేందర్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 28న ప్రారంభం కాగా, నేటితో ముగిసింది. అభయ హస్తంలో భాగంగా ఆరు గ్యారంటీలో భాగంగా పలు గ్యారంటీ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తూర్ మండలంలో 6260 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో దండు శరత్‌చంద్రబాబు తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో 4011 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

శంషాబాద్‌లో 14,267 దరఖాస్తులు

శంషాబాద్ రూరల్ : అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. శంషాబాద్ మండలంలో మొత్తం దరఖాస్తులు 14,267 వచ్చాయని, ఇతర దరఖాస్తులు 10,500 వచ్చినట్లు ఎంపీడీవో వసంతలక్ష్మి తెలిపారు. చివరిరోజు ప్రజాపాలన కేంద్రాల వద్ద ప్రజలు బారులుతీరారు. మండల పరిధిలోని నర్కూడలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్పంచ్ సున్నిగంటి సిద్దులు, వార్డు సభ్యులు తదితరులున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

చేవెళ్ల : అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో చివరి రోజు శనివారం చేవెళ్ల గ్రామ పంచాయతీలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, వార్డుసభ్యులు మల్లారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ షురూ

మంచాల/యాచారం : ఐదు గ్యారంటీల అమలుకు సంబంధించి గ్రామసభల్లో సేకరించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. మంచాల మండల పరిధిలో 23 గ్రామపంచాయతీల్లో వారం పాటు నిర్వహించిన గ్రామసభల్లో మొత్త 15వేల దరఖాస్తులు అందాయి. తదుపరి కార్యాచరణలో భాగంగా వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు. దరఖాస్తుల కంప్యూటరీకరణ వేగవంతం చేశామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా ప్రజాపాలన దరఖాస్తులను యాచారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు ఆన్‌లైన్ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లతో దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ చేస్తున్నారు. ప్రజాపాలన సందర్భంగా ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ముందుగా ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేశారు. మండలంలో మొత్తం 16,970 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. శనివారం 1,207 దరఖాస్తులు అందాయన్నారు.

అన్ని వర్గాలకు మేలు

కడ్తాల్ : ప్రజాపాలన అభయ హస్తం గ్రామ సభలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని డీసీసీ అధికార ప్రతినిధి, ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కడ్తాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిందని ఆరోపించారు. మండల కో-ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమనగల్లు వైస్‌ఎంపీపీ అనంతరెడ్డి అన్నారు. మంగళపల్లి గ్రామంలో ప్రజాపాలన అభయ హస్తం గ్రామసభలో శనివారం అనంత రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన పేదలందరు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సిబ్బంది అనిత, పద్మ, రమేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల : దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ శైలజాఆగిరెడ్డి

ఆమనగల్లులో 11,958 దరఖాస్తులు

ఆమనగల్లు : ఆమనగల్లు మున్సిపాలిటీ సహా మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో అభయ హస్తం ఆరు గ్యారంటి పథకాలకు 11,958 మంది దరఖాస్తులు చేసుకున్నారు. డిసెంబర్ 28 నుంచి శనివారం వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో 6,532, ఆమనగల్లు మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో 5426 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్, ఎంపీడీవో పారుఖ్ హుస్సేన్ తెలిపారు. దరఖాస్తులను జనవరి 17 వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.

క్రైం కార్నర్

భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య



చంచల(ఫైల్)

ఆదిభట్ల, జనవరి 6 : భర్త వేధింపులు తాళలేక భార్య ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుర్క యాంజాల్‌లో శనివారం చోటు చేసుకుంది. ఆదిభట్ల ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని కలబురిగి జిల్లాకు చెందిన ఆనంద్ విఠల్‌రావు జ్యోషి తన కుమార్తె చంచలను నారాయణ జ్యోషి అనే వ్యక్తితో 14 ఏళ్ల క్రితం వివాహం జరిపించింది. వారు జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ఇద్దరు పిల్లలతో తుర్క యాంజాల్ శ్రీరాం నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. కొద్ది కాలంగా చంచల భర్త నారాయణ జ్యోషి మద్యం సేవించి తరుచూ మానసికంగా వేధించేవాడని, గతంలో పెద్దల సమక్షంలో మందలించడం జరిగిందని తెలిపారు. మూడు రోజుల క్రితం మృతురాలి సోదరుడు సాయినాథ్‌కు నారాయణ జ్యోషి ఫోన్‌చేసి సోదరిని తీసుకెళ్లాలని, కావాలంటే ఎంత డబ్బైనా ఇస్తాను కానీ.. తనతో కాపురం చేయలేను అని చెప్పాడు. ఈక్రమంలో ఈనెల 5న రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తుర్కయాంజాల్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో తాను అద్దెకు ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని చంచల మృతిచెందినట్లు స్థానికులు మృతురాలి తండ్రికి ఫోన్ చేసి చెప్పారు. పోలీసుల సహాయంతో మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అల్లుడి వేధింపులు తట్టుకోలేకనే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని, నారాయణ జ్యోషిని చట్టపరంగా శిక్షించాలని తండ్రి ఆనంద్ విఠల్‌రావు జ్యోషి శనివారం ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం రేవంత్‌ను కలిసిన ఎస్ఎన్ రెడ్డి



సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఎన్ రెడ్డి

ఆమనగల్లు, జనవరి 6: ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు శ్రీపాతి నర్సింహారెడ్డి శనివారం సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జాతీయ, రాష్ట్ర నాయకులతో కలిసి సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల గురించి నర్సింహారెడ్డి సీఎంకు వివరించారు. రేవంత్‌ను కలిసిన వారిలో శ్రీనయ్య, రవీందర్ రెడ్డి, సచ్చిదానంద రెడ్డి, డీవీఎన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చేవెళ్ల అభివృద్ధికి కృషి



రజకనగర్ కాలనీలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, తదితరులు

చేవెళ్ల, జనవరి 6 : గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల గ్రామంలోని రజక నగర్ కాలనీల్లో రజక సంఘం భవన నిర్మాణాన్ని 166 గజాల్లో దాదాపు రూ.25 లక్షల సొంత నిధులతో సర్పంచ్, పీఏసీఎస్ ఛైర్మన్ చేపడుతున్నారు. ఈమేరకు శనివారం వారు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలు, ప్రభుత్వాలకు సంబంధం లేకుండా సొంత నిధులతో రజక భవన్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ యాదయ్య, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వార్డుసభ్యులు జంగనోళ్ల హరికృష్ణ, మల్గారి మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వార్డుసభ్యుడు వై. శ్రీనివాస్, రజక సంఘం మండలాధ్యక్షుడు సి.శ్రీనివాస్, నాయకులు వినోద్‌కుమార్, కుమార్, రాములు, పెంటయ్య, మల్లేశ్, శివకుమార్, పాండు, బాలు, వెంకటేశ్, వెంకటయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, గవ్వల శేఖర్, మల్లేశ్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

ఏడేళ్లుగా.. సెలవు పెట్టకుండా..

● విధిగా కళాశాలకు వచ్చిన ప్రిన్సిపాల్

● తోటి అధ్యాపకుల ఘన సన్మానం



ప్రిన్సిపాల్ రమణమూర్తిని సన్మానిస్తున్న అధ్యాపకులు

మహేశ్వరం, జనవరి 6 : వారానికో సెలవు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న ప్రస్తుత సమాజంలో.. తన 36 ఏళ్ల సర్వీసులో 7 సంవత్సరాల పాట ఒక్క సెలవు కూడా తీసుకోకుండా విధులు నిర్వహించాడు ఆ ప్రిన్సిపాల్. ఈమేరకు ఆయన్ను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే.. మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ రమణమూర్తి 1988 డిసెంబరు 12న ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం కళాశాల అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. కాగా, రమణమూర్తి ఎక్కడ పనిచేసినా విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచడంతో పాటు మంచి ఫలితాలు సాధించడంలో ముఖ్య భూమిక పోషించేవారు. 61 ఏళ్ల వయస్సులో కూడా ఒక్క సెలవు తీసుకోకుండా విధులు నిర్వహించడంతో 2022 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుతో సత్కరించింది. శనివారం మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్ రమణమూర్తిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

యువత క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ శివప్రసాద్

కడ్తాల్, జనవరి 6: యువత, విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సీఐ శివ ప్రసాద్, జడ్పీటీసీ దశరథ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సంక్రాంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహరెడ్డి, ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్‌లతో కలిసి సీఐ, జడ్పీటీసీలు ప్రారంభించారు. రైతుసమన్వయ సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జహంగీర్‌అలీ, మాదారం గణేశ్‌గౌడ్, కేశని మహేశ్, రాజు, యాదయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, విజయ్, మల్లయ్య, నిర్వాహకులు మహేందర్ రెడ్డి, జగన్‌యాదవ్, సీహెచ్ మహేశ్, సన్ని, వరికుప్పల రాజు, మాదారం విజయ్‌గౌడ్, తదితరులున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కడ్తాల్, జనవరి 6 : సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిచిందని లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జంబుల రంగారెడ్డి స్మారకార్థం జి.చెన్నకిషన్‌రెడ్డిసుధ దంపతులు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి చెన్నకిషన్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ వేణుగోపాల్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, బీసీ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు జహంగీర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలను విస్తృత పరుస్తాం

ఆమనగల్లు , జనవరి 6: కల్వకుర్తి నియోజకవర్గంలో లయన్స్‌క్లబ్ సేవలను మరింతగా విస్తృత పరుస్తామని లయన్స్‌క్లబ్ నియోజకవర్గ అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని భవాని గార్డెన్‌లో శనివారం లయన్స్‌క్లబ్ సమావేశం నిర్వహించారు. క్లబ్ సేవా కార్యక్రమాలపై చర్చించి కార్యక్రమాల ప్రణాళిక రూపొందించారు. ఎనుగొండ రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్ రెడ్డి, వైస్‌గవర్నర్ మహేంద్రకుమార్ రెడ్డి, జిల్లా ఛైర్మన్ ఓంకారం, చంద్రశేఖర్, నటరాజ్ యాదయ్య, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఆర్డీడీ లక్ష్మారెడ్డి, సభ్యులు మనోహర్‌రెడ్డి, మురళీధర్ పోలా, చంద్రశేఖర్, గుజ్జరి నర్సింహ్మ, మహేశ్వర్‌రెడ్డి, బండెల రాంచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

యాచారం, జనవరి 6 : విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు శ్రద్ధగా చదవాలని పాఠశాలకు మంచి పేరు తేవాలని కుర్మిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తు పాండురంగారెడ్డి సూచించారు. శనివారం పాఠశాలలో స్వయంపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా వికాస్, డీఈవోగా శివరాం, ఎంఈవోగా ప్రవీణ్, ప్రధానోపాధ్యాయుడిగా మనీషా విధులు నిర్వర్తించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, శ్రీనివాస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు



కేశంపేట : రాముని అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

మాడ్గుల/కేశంపేట/చౌదరిగూడ/కొందుర్గు, జనవరి 6: అయోధ్య శ్రీరామమందిరంలో పూజించిన అక్షింతలను ప్రతీ ఇంట్లో ఉంచుకుని మోక్షం పొందాలని కొల్కులపల్లి ఎంపీటీసీ, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం కొల్కులపల్లి గ్రామానికి అక్షింతలు చేరుకున్నాయి. మాడ్గుల మండలం కొల్కులపల్లిలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అక్షింతలకు పూజలు నిర్వహించారు. కేశంపేట మండల కేంద్రంలో శనివారం అయోధ్య అక్షింతలను ఊరేగించారు. చెర్ల మైసమ్మ ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. ప్రతి ఇంటికీ రామమందిర చిత్రపటంతో పాటు అక్షింతలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శివాజీ. విశ్వహిందు పరిషత్ నాయకులు పాల్గొన్నారు. చౌదరిగూడ మండల కేంద్రంలో అక్షింతలను రామాలయం నుంచి బొడ్రాయి వరకు ఊరేగించారు. ప్రజలకు అక్షింతల వితరణ చేశారు. మచ్చ సుధాకర్ రావు, గూడ వెంకటస్వామి, కంచరి శ్రీనివాస్, రమేష్, చందు, మల్లేష్, బస్వరాజు, స్వామి, నారాయణ, రామచందర్, శాంతమ్మ, గట్టప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరాముడి అక్షింతలను కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్లలో ఇంటింటికీ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో అక్షింతలకు ఉరేగింపు నిర్వహించి వితరణ చేశారు. సర్పంచ్ సంధ్యారాణి శేఖర్, డాక్టర్ పి.వెంకటేష్, సత్యానారాయణ, అంజనేయులు, శివరాజ్, సిద్దు, సాయిలు, ప్రభు, యాదయ్య గౌడ్, అనంతయ్యగౌడ్, శంకరయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాడ్గుల : అక్షింతలను అందజేస్తున్న కిషన్‌రెడ్డి

క్రికెట్ కిట్లు అందజేత

కడ్తాల్ , జనవరి 6: విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రికెట్, వాలీబాల్ కిట్లను ఎక్వాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో శనివారం సర్పంచ్ జంగం సుగుణ సాయిలు, ఎంపీటీసీ ఉమావతిబుగ్గయ్య గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జోగు వీరయ్య విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, జంగం వెంకటేశ్, మల్లేశ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్, ఆంజనేయులు, వేణు, సురేశ్, సూర్యనారాయణ, నరేశ్, నాగరాజు, నవీన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

మొయినాబాద్, జనవరి 6 : గురుకుల పాఠశాలల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచినట్లు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి డాక్టర్ శారద తెలిపారు. ఈ నెల 20 వరకు గడువు పొడిగించబడిందని చెప్పారు. 4వ తరగతి చదువుతున్న బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేడు షాద్‌నగర్‌కు సజ్జనార్ రాక

షాద్‌నగర్ అర్బన్, జనవరి 6: ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో నేడు(ఆదివారం) నిర్వహించే సామూహిక భోజనోత్సవానికి రాబోతున్నారని డీఎం ఉష తెలిపారు. ఉదయం 10.30 గంటలకు వచ్చి కార్మికులకు సూచనలు చేసి, సామూహిక భోజనంలో పాల్గొంటారన్నారు.

సంక్షిప్తంగా..

● **కేశంపేట** : మండల పరిధిలోని వేముల్‌నర్వ శివారులోని నంబయ్యగుట్టపై వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. సర్పంచ్ మంజులమల్లేష్, ఉపసర్పంచ్ జ్యోతిరాధకృష్ణ, లాస్యఆనంద్‌రెడ్డి దంపతులు కల్యాణం నిర్వహించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ విశాలశ్రవణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● **ఆమనగల్లు** : ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్‌ఛైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుర్రం కేశవులు జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కర్నాటి శ్రీధర్‌రెడ్డి, పూసల సత్యం, వస్పుల సాయిలు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలను నాటారు.

● **తలకొండపల్లి** : చీపునుంతలకు చెందిన లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మహేశ్, స్థానిక నాయకులు పరామర్శించారు. రూ.6 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

● **షాబాద్** : మండల పరిధిలోని బొబ్బిలిగామలో పడిపూజ కార్యక్రమానికి ఉమాశంకర్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. అనంతరం స్వాములు ఇరుముడులతో శబరిమలకు బయలుదేరారు.

బాలాజీ సింగ్‌కు 'ఎమ్మెల్సీ' ఇవ్వాలి

ఆమనగల్లు, జనవరి 6: మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, జడ్పీ వైస్ ఛైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి సంజీవ్ అన్నారు. బాలాజీసింగ్ సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలని ఆయన కోరారు. కోనాపూర్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంజీవ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం బాలాజీ సింగ్ అనేక ఉద్యమాలు చేశారన్నారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయంలోనూ కీలకపాత్ర పోషించారని సంజీవ్ అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం, సీఎం రేవంత్ ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు.

టీఎస్‌డీడీసీఎఫ్ ఎండీని కలిసిన పాల సేకరణ కేంద్రాల అధ్యక్షులు



చిట్టెంలక్ష్మీకి పుష్ప గుచ్ఛం ఇస్తున్న పాల సేకరణ కేంద్రాల అధ్యక్షులు

ఆమనగల్లు , జనవరి 6: టీఎస్‌డీడీసీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చిట్టెం లక్ష్మిని శనివారం కడ్తాల పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని పలు గ్రామాల పాలసేకరణ కేంద్రాల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాడిరైతుల సమస్యలను ఎండీ దృష్టికి తీసుకుపోయినట్లు కడ్తాల పాల సేకరణ కేంద్రం అధ్యక్షుడు చేగూరి వెంకటేశ్ తెలిపారు. నెల రోజులుగా పాల బిల్లులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో 15 రోజులకు ఒకసారి బిల్లు వచ్చేవని, ప్రస్తుతం నెల రోజులు దాటినా బిల్లులు చెల్లించ లేదని తెలిపారు. బిల్లులు చెల్లించేలా చూస్తానని ఎండీ పేర్కొన్నట్లు చెప్పారు. పశువుల దాణాను కూడ సక్రమంగా సరిపడా సరఫరా చేయాలని వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. కడ్తాలలో పాల శీతలీకరణ కేంద్రం ఎదుట నిర్మించిన దుకాణ సముదాయాన్ని ప్రారంభించాలని కోరామని తెలిపారు. సొసైటీ అధ్యక్షులు బీచ్యనాయక్, కృష్ణయ్య, రంగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్రంపై పట్టు సాధించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ

షాబాద్, జనవరి 6 : విజ్ఞాన శాస్త్రంపై పట్టు సాధించాలని షాబాద్ సర్పంచ్ సుబ్రహ్మణ్యే శర్మ, ఎంపీడీవో అనురాధలు అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో ఎంపీడీవో, ఎంఈవో శంకర్ రాథోడ్‌లతో కలిసి సర్పంచ్ విజ్ఞాన శాస్త్ర పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు వెలికి తీయొచ్చన్నారు. రేపటి భవిష్యత్ విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు. హెచ్‌ఎంలు గోవింద్, యామిని, ఉపాధ్యాయులు కృష్ణకుమారి, విద్యార్థులు తదితరులున్నారు.